# Zion Assembly Church of God

## విశ్వాసము యొక్క సారాంశము (Abstract of Faith)

### పరిచయము (Introduction)

దేవునితో కలిసి యుండుటకు తమంతట తాముగా నిర్ధారించుకొని ఆయనకు విధేయులై క్రీస్తు బోధనలను, ఆయన శిష్యులైన అపోస్తలుల బోధలను అంగీకరించి, వాక్యానుసారముగా(నిర్గమకాండము 19:3-6, యోహాను 14:6,8,14, అపొ.కార్యములు 2:42 మరియు ఎఫెస్సీయులకు 5:24-32) జీవించేటటువంటి ఆత్మతో నింపబడిన విశ్వాసుల యొక్క కూటమి ఈ సీయోను అసెంబ్లీ దేవుని సంఘము. ప్రస్తుత అపోస్తలుల కాలంలో అనేకులు విశ్వాసమునుండి తొలగిపోయి పడిపోవుచున్న తరుణంలో ఈ వాగ్దానం స్థిరమైనది (2 వ థెస్సలొనీకయులు 2:1-12, 1 తిమోతి 4:1-3, 2 పేతురు 2, 3:1-12 మరియు యూదా 3:19).

"పవిత్రమైన గొప్ప విశ్వాసముతో" కలిసి జీవించి ఆరాధించుటకు," సత్యమార్గములో నడచుటకు", ఆత్మల ఐఖ్యతను పెంపొందించుటకు ప్రయత్నించుట, శాంతి నిబంధనలో దేవుని కృపలను, ప్రేమను, పవిత్రతను వాళ్లలో సాగుచేసుకొనుటకు వారి సహవాసంలో క్రీస్తు కృప ద్వారా, శక్తి ద్వారా యేసుక్రీస్తు యొక్క రూపమును సంపూర్తిగా ధృఢపరచుకొని, ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన వలె కనపడాలని ఆశించి, సంఘ కాపరులు, సభ్యులు తమంతట తాము ఈ సంఘము యొక్క నిర్ణయాలకు కట్టుబడి నిర్ధారణ చేసియున్నారు. (రోమీయులకు 8:29, కొలస్సీ 1:1-17, 1 యోహాను 3:2).

అంతేకాక, దేవుని ఇల్లంతటిలో పరస్పర ప్రేమ, జాగ్రత్తలు వృద్ధిచేయుటకు, సీయోను అసెంబ్లీ సంఘ సభ్యులు, సంఘాధినేతలు అంతరంగిక పరిష్కారములకు కృషి చేయుటకు, విశ్వాసులు యేక మనస్సుతో చూచుటకు, యేక భావముతోను మాటలాడుటకు, యేక మనస్సుతో నడచుటకు, విశ్వాసుల యొక్క ఐఖ్యతను సాధించేంత వరకు సంఘము కొరకు కష్టించి పనిచేయుటకు కమిట్ చేసుకున్నారు.( యెషయా 52:8, 1 కొరింథీ 1:10, ఫిలిప్పీయులకు 3:16). ఈ విషయమునకనుసరించి అపోస్తలుల దర్శనమును ముందుకు తీసుకునిపోవుటకు వెదకుచున్నారు. దేవుని కుమారుని యొక్క జ్ఞానములోను, ఐఖ్య విశ్వాసములోను మరియు క్రీస్తు పరిపూర్ణతలోనికి మనమందరము వచ్చేంత వరకు ( ఎఫెస్సీ 4:13). ఈ సంఘము ప్రపంచమంతటా సంపూర్తిగా క్రీస్తు సువార్తను ప్రకటించి అనేకులను క్రీస్తుకు విధేయులగునట్లు చేయుటకు కట్టుబడి యున్నారు (మత్తయి 28:19).

### సంఘ సభ్యత్వం (Church Membership)

దేవుని సంఘంలో సభ్యత్వం అందరికి తెరిచే యుంటుంది అనగా ఎవరైతే నూతన జన్మయొక్క ఫలము కలిగి మంచి సాక్ష్యము కలిగి క్రీస్తుతోను మరియు సంఘముతోను కలిసి సువార్త వెలుగులో నడచుటకు నిబంధన చేస్తారో అలాంటి విశ్వాసులు అందరికి దేవుని సంఘంలో సభ్యత్వం దొరుకుతుంది. అభ్యర్థులు ఈ క్రింది ఇవ్వబడిన పవిత్ర కర్తవ్యములవలన సంఘ సభ్యులుగా మారెదరు.

మీరు పరిశుద్ధగ్రంథమైన బైబిలు దేవుని మాట అని అంగీకరించి, నమ్మి, అభ్యసించి, వీటి బోధనలు క్రొత్త నిబంధనతో సవ్యముగా విభాగింపబడినవని నమ్మి, మీ విశ్వాస నియమం ప్రకారం అభ్యాసము, పరిపాలన, క్రమశిక్షణతో ఒక్క శరీరముగా కలిసిపోయి సువార్త వెలుగులో మంచి జ్ఞానము, సామర్ధ్యము పొంది నడచుకొందునని ఒప్పుకొనుచున్నాను అని దేవుని సముఖమందు నిజాయితీగా ప్రమాణము చేయుదువా?

ఈ వాగ్దానం (నిర్ధారణ) సిద్ధాంత నిబంధనకు జవాబుగా, "నేను దేవుని కృప చేత ఉన్నాను" అని అభ్యర్థి జవాబివ్వాలి. సంఘాధినేత క్రొత్త సభ్యునిపై చేతులుంచి, దైవ సంబంధమైన నడిపింపు మరియు బలం పొందుట కొరకు ప్రార్థించెదరు. సంఘమంతా ఎంతో వాత్సల్యంతో ఏకీభవించి ఆమెకు లేదా అతనికి వారి దక్షిణ హస్తము అందించి వారి సహవాసంలోనికి స్వాగతించెదరు.

### పవిత్ర గ్ర:థములోని బోధనల్లో ప్రాముఖ్యమైనవి (Teachings That Are Prominent In The Scriptures)

గమనిక (Note):

ఈ క్రింది ప్రకటించిన అంశములు ఒక సిద్ధాంతమును ఏర్పాటు చేయుటకు ఉద్దేశించినవి కావు లేక సంఘ నిర్మాణ క్రమంలో నమ్మకాలను గురించిన పూర్తి వివరణకు సంబంధించిన ఆలోచన కాదు. పవిత్ర లేఖనములనుండి కొన్ని ముఖ్యమైన మరియు మూలధారమైన బోధనలు, సిద్ధాంతాలను వెలికితీసి, వాటి సారాంశాన్ని సంఘము యొక్క విశ్వాస నియమమునకు ప్రాముఖ్యమైన అంశములుగా ఎత్తి వ్రాయబడినవి.

### త్రిత్వము (The Trinity)

బైబిలు మనకు బోధించునదేమనగా, నిత్యుడగు దేవుడు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అనే ముగ్గురు వ్యక్తుల కలయికగా గుర్తింపును కలిగియున్నారు. ఈ ముగ్గురు స్పష్టమైన గుర్తింపును కలిగియున్నప్పటికి వారి స్వభావములో విడదీయరాని ఒకే దైవత్వాన్ని కలిగియున్నారు ( రోమా 5:5, 15:16, 30:2, కొరింథీ 1:20, 5:19, యోహాను 3:5, ఎఫెస్సీ 2:18, తీతుకు 3:5). తండ్రి దేవుడై యున్నాడు (ఎఫెసీ 4:6). కుమారుడు దేవుడై యున్నాడు ( యోహాను 1: 1-3, 10:1, హెబ్రీ 1:8, ప్రకటన 1:8). పరిశుద్ధాత్మ దేవుడై యున్నాడు ( యోహాను 14:17, 16:13, అపొ.కా. 5:3, 1 కొరింథీ 2:10). అయినను వారు ముగ్గురు దేవుళ్ళుగా కాక ఒక్కడే దేవుడుగా ఉన్నారు (ద్వితీయోపదేశకాండము 6:4). ఈ ముగ్గురు వ్యక్తుల దైవ సంబంధమైన త్రిత్వము మానవుని మోక్షార్థమై పరిపూర్ణ ఐఖ్యతతో పనిచేయును ( యోహాను 3:5, 6:44, 14:6, 16, 17, 2 కొరింథీ 5:19).

### యేసుక్రీస్తు (Jesus Christ)

యేసుక్రీస్తు అదృశ్యుడైన దేవుని ప్రతిరూపము (కొలస్సీ 1:15) మరియు దేవుని అద్వితీయ కుమారుడు. ఆయన ద్వారా దేవుడు సశరీరుడుగా ప్రత్యక్షపరచుకొని, ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొంది, దేవదూతలకు కనబడి, రక్షకుడని జనములలో ప్రకటింపబడి, లోకమందు నమ్మబడినవాడై, ఆరోహనుడై తేజోమయుడై, మనకొరకు విజ్ఞాపన చేయుట కొరకై దేవుని కుడిపార్శ్వమందు ఆశీనుడాయెను (అపో.కా.7:55, 1 తిమోతి 3:16). ఆయన ద్వారా మాత్రమే పరలోక తండ్రి యొద్దకు మానవులు ప్రవేశించే అర్హత లభించింది. ఆయన శిలువ మరణముచేత మనకు రక్షణ అనుగ్రహించబడింది. "మరి ఎవరి వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి యే నామమున రక్షణ పొందలేము ( అపొ.కా 4:12). "లోకపాపమును మోసికొనిపోవు దేవుని నిష్కపటమైన గొఱ్ఱెపిల్ల " ( యోహాను 1:29). ఆయన సంఘమునకు శిరస్సైయున్న లాగున మన శరీరమునకు రక్షకుడై యున్నాడు (ఎఫెసీ 5:23)

### బైబిలు(The Bible)

పవిత్ర లేఖనములు అయినటువంటి పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన రెండూ కూడా మానవుల పట్ల దేవుని చిత్తాన్ని తెలియచేయుచున్నవి. ఈ లేఖనాలు ప్రేరేపించబడినవి, తప్పులేనివి, ఎన్నడూ మార్చబడనివి ( 2 తిమోతి 3:14-16, 2 పేతురు 1:16-21). పవిత్ర గ్రంధము యొక్క సత్యములు ప్రవచనములు, మాదిరి, నీతి బోధన, ఉపమానరీతిగా పరిశుద్ధాత్మ శక్తి ద్వారా బయలుపరచబడినవి. పవిత్ర గ్రంధము యొక్క బోధనలు - ప్రాముఖ్యముగా నూతన నిబంధన వెలుగులో - సంఘము యొక్క విశ్వాస పరిపాలనలోను, అభ్యాసములోను, అజమాయిషీలోను మరియు క్రమశిక్షణతోను (అపొ.కా.2:42, 2 పేతురు 3:1,2,) దేవునియొక్క వాక్యపు వెలుగులో నడచుట, సిద్ధాంతములను అనుసరించుట, నిర్ధారణకు కట్టుబడియుండుట ఈ సీయోను దేవుని సంఘము యొక్క లక్ష్యము. 'నీ వాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది (కీర్తనలు 119:105).

### సంఘము (The Church)

దేవుని ఆజ్ఞలను అనుసరించి నడవడానికి దేవునితో నిబంధన వలన రూపొందించబడిన విశ్వాసుల యొక్క కూటమియే సంఘము (చర్చి) (నిర్గమ కాండము 19:5-8, 24:3-8, కీర్తనలు 119:57, యోహాను 14:15, 17:6, 8, 14:1 పేతురు 2:9). పరిశుద్ధ లేఖనాలు పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రజల కొరకు సిద్ధాంతపరంగా ఏర్పడి పనిచేయును (యెషయా 2:2-4, 9:7, మత్తయి 18:15-20, 1 కొరింథీ 12:28). ప్రస్తుతము అబద్ధ సహోదరుల వల్ల, దేవుని నుండి వైదొలగిన వారి వల్ల సంఘము అసంపూర్ణంగా తయారైనది (1 కొరింథీ 5, గలతీ 2:4, యూదా 4). దేవుని రాజ్యము తిరిగి జన్మించినటువంటి విశ్వాసుల యొక్క ఆత్మీయ రాజ్యంగా ప్రసిద్ధి చెందినది (యోహాను 3:3-8, రోమా 14:17, కొలస్సీ 1:13). దేవుని రాజ్యములోనికి తిరిగి జన్మించిన ప్రతి స్త్రీ, పురుషుడు సంఘములో చేర్చబడతారు (యోహాను 3:3-8, అపొ.కా.2:47). వాక్యముతో ఉదక స్నానము చేత పవిత్రపరచబడి నిర్దోషమైనదిగా మహిమగల సంఘముగా (ఎఫెసీ

5:26,27) ఈ సంఘము ప్రపంచమంతట సువార్త ప్రకటించుటకు విజయవంతమవుతుంది (మత్తయి 24:14,28:18:20, మార్కు 16:15,16). సాధారణ సమావేశము అతిపెద్ద న్యాయసభ యొక్క అధికారము కలిగి సంఘంలో పరిశుద్ధ గ్రంధ సారాంశములను తెలియచేప్పేదిగా ఉంటుంది (అపొ.కా.15, 16:4,5). సాధారణ సమావేశము యొక్క ఉద్దేశ్యము పరిశుద్ధుల సహవాసంలో ఐఖ్యతను ఉత్పన్నం చేయుటకు నిర్దేశించి, పరిశుద్ధ గ్రంధంలోని వెలుగును, అవగాహనను కనుగొని సంఘముల మధ్య, సంఘాధిపతుల మధ్య ఉన్న విభేధములను సరిచేసి ఇవ్వబడిన వివరణలను ఆకళింపు చేసుకోవడానికి తీర్మానించడమైనది. సంఘసభ్యుల మొత్తం సమావేశము ఎదుట, విశ్వాస సంబంధమైన అన్ని అంశములు, పరిపాలన మరియు క్రమశిక్షణ క్షుణ్ణంగా చర్చించి స్పష్టంగా తెలియచేసే ఆత్మీయ ఆంగీకారం( 12,22,28) అధ్యక్షునిపై ఆధారపడియండును. ఈ విధంగా చేయడం పరిశుద్ధాత్మునికి, మాకు మంచి ఆమోదయోగ్యంగా ఉంటుంది. పురుష సభ్యులందరూ ఈ సమావేశములో చురుకైన వాగ్దాటి మరియు నిలకడ కలిగియుంటారు. స్త్రీలు సంఘము మరియు పరిచర్యకు ప్రాముఖ్యమైన పాత్ర వహిస్తారు. సంఘమునకు సంబంధించిన అంశములు అధికారులతో మాట్లాడాలంటే వారి ఉద్దేశ్యములను సంశయములను తమ భర్తల ద్వారా సంఘ పెద్దలతో చెప్పవలెను (1 కొరింథీ 11:3,7-9, 14:34-36, 1 తిమోతి 2:2, 3:1-9).

### మానవుడు (Man)

దేవుని యొక్క సృష్టి అంతటిలో మానవుడు అసాధారణ వ్యక్తి, దేవుని పోలికగా, ఆయన స్వరూపమందు మాత్రమే సృజింపబడినవాడు(ఆదికాండము 1:27, 5:2, ప్రసంగి 7:29, 1 కొరింథి 11:7, ఎఫెస్సి 4:24). మానవుడు దేవునితో అసాధారణమైన భాంధవ్యం కలిగియున్నాడు. "ప్రాణము" "ఆత్మ" విషయంలో పూర్తిగా భేదము ఉన్నప్పటికి (హెబ్రి 4:12 మరియు యోహాను 12:27, 13:21 కి సమానము) మానవుని సహజత్వము దేహము, ప్రాణము మరియు ఆత్మతో కూర్చబడినవి (యోబు 32:8, ప్రసంగి 12:7, మత్తయి 10:28, 1 కొరివథి 15:45, 1 థెస్సలొని5:23, హెబ్రి 4:12). భూమీమ్మద జీవించు ప్రాణులన్నిటిలోను మానవుడు మాత్రమే దేవుని జీవవాయువును కలిగి మరణం లేని ఆత్మను కలిగియున్నాడు. (ఆదికాండము 2:7, 1 కొరింథి 15:45). ఆ విధంగా మానవుడు పరలోకంలో గాని, నరకంలో గాని నిత్యజీవంతో లేదా నిత్యమరణంతో నశించిపోని గమ్యస్థానాన్ని కలిగియున్నాడు( రోమా6:23, ప్రకటన 20:4-6, 21:7,8) మానవుడు దేవుని ఆదేశానుసారం ఒక్క రోజులో నిర్మింపబడ్డాడు. అతడు క్రమముగా రూపొందించబడటం కాని లేదా అదృష్టవశాత్తు ఉనికి కలిగియుండడం గాని జరుగలేదు. అంతేకాక భూమీమ్మద చలించు ప్రతి జీవిపైన, జంతువులపైన అధికారము ఇవ్వబడిన విధానము చూచినట్లయితే మానవుని సాటిలేనితత్వం కనబడుతుంది. మానవుని ఈ సాటిలేని తత్వాన్ని బట్టి కొంతమంది జ్యోతిష్యులు ఆనందిస్తారు. "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్చర్య కార్యములు" (కీర్తనలు 139:14).

మానవుడు పురుషునిగాను, స్త్రీ గాను సృజించబడెను ( ఆదికాండము 1:27, 2:18, 21-25) ఈ లింగ వ్యత్యాసము ననుసరించి ఒకరికొకరు భక్తి శ్రద్ధలతో దేవుని కొలువులో భార్యాభర్తలుగా ఉండి (2:21-25, మారు& 10:6-9) ఒకరికొకరు సహచర్యం మరియు సౌకర్యం కలిగి ఫలించి, అభివృద్ధి పొంది (వ.28, 9:21) ఈ భూమిని నింపండి అని దేవుడు వారిని దీవించెను (సామె.18:22, ప్రసంగి 9:9, ఎఫెస్సి 5:22-25, 28:31, 1 పేతురు3:7). మానవుని కొరకు దైవ సంబంధమైన ఆజ్ఞ యేదనగా అక్రమ లైంగిక సంబందము ( వివాహానికి ముందు లైంగిక సంబంధము, హోమో సెక్సు), వ్యభిచారము (వివాహబంధంలో అపనమ్మకత్వం, విడాకులు మరియు భర్త లేదా భార్య బ్రతికి ఉండగానే మరల వివాహము చేసుకొనుట), దేవుడు మానవుని కొరకు డిజైన్ చేసినటువంటి ఆయన ప్రణాళికను పాడుచేయుట మొదలగునవి దేవునికి విరోధమైనవిగా ఉన్నాయి (మలాకి 2:14-16, మత్తయి 5:28, మార్కు 10:7-12, లూకా 16:18, రోమా 7:2, 3, 1 కొరింథి 7:10, 11, 39).

మానవుడు దేవుని ఉనికిని కలిగియండడం వలన తప్పు ఒప్పులను మరియు తన ప్రవర్తనకు తాను జవాబుదారిగా ఉండుట వంటి నీతియుక్తమైన సహజ జ్ఞానాన్ని కలిగియున్నాడు (అపొ.కా. 17: 28-30, రోమా 1:19, 20, యోహాను 1:9). దేవుని ఉనికిని కలిగియున్నటువంటి మానవునిలో నీతియుక్తమై బాధ్యత, సంజాయిషీ ముందుగానే ఉంచబడ్డాయి మరియు స్వేచ్ఛ ఇవ్వబడింది, ఈ స్వేచ్ఛ దేవుడు బయలుపరచినటువంటి ఆయన చిత్తానికి విధేయత చూపించడానికి లేదా అవిధేయత చూపించడానికి సామర్ధ్యాన్ని కలిగి ఉంది (యెహోషువ 24:15-25, 1 రాజులు 18:21, యెహెజ్కేలు 20:39, లూకా 13:35, యోహాను 3:36, ప్రకటన 22:17).

మానవుడు దేవుని పోలికలో పవిత్రంగా సృష్టించబడ్డాడు (ఆదికాండము 1:27,31, 5:1,2) కాని ఏదేను తోటలో అతని

పతనము అతన్ని పాపములోను మరియు అవినీతిలోను ముంచివేసెను. పై భాగములో చెప్పుకున్నట్లుగా అతడు విధేయత కలిగియుండడానికి లేదా అవిధేయుడవడానికి అతను కలిగి యున్న సేచ్ఛే కారణం అది ముందుగానే చెప్పబడింది. సాతాను దుర్బోధ యొక్క ప్రభావం వలన దేవునికి అవిధేయత చూపించడాన్నే ఎన్నుకున్నాడు. మానవుడు దేవదూతల వంటి వాడు కాదు, అతడు ఒక వంశము లేదా ఒక జాతి అయి ఉన్నాడు కావున ఆదాము చేసిన పాపము మానవజాతి అంతటికి సంక్రమించినది (ఆదికాండము 3:6, రోమా 5:12, 1 కొరింథి 15:21). మానవునికి విమోచన మరియు దేవునితో మానవునికి సమాధానము యేసుక్రీస్తు సిలువ త్యాగం ద్వారా సాధ్యమైనది (రోమా 5:15-19).

క్రీస్తు రెండవ మానవుడైన ఆదాము (1 కొరింథి 15:22,45) కాబట్టి అతడు మనుష్య కుమారుడుగా పిలువబడ్డాడు అలాగే దేవుని కుమారుడుగా పిలువబడ్డాడు (మత్తయి 12:8, 16:13, లూకా 1:35, యోహాను 1:14, కొలస్సీ 1:15,19, హెబ్రి 1:8, ప్రకటన 1:8). ఆయనలో దేవుడు మరియు మానవుడు ఒక్కరుగా జీవించారు (యోహాను 1:1-3, 14, ఫిలిప్పీ 2:5-8). మొదటి ఆదాము దారి తప్పి మానవులను పాపములో ముంచివేశాడు. రెండవ ఆదాము అయిన క్రీస్తు పాపముమీద జయం కలిగి జీవించాడు (2 కొరింథి 5:21, హెబ్రి 4:15), మనము కూడా రక్షణ పొంది పాపము మీద జయము కలిగి జీవించగలుగుటకు మార్గాన్ని సాధ్యపరిచాడు (యెషయా 53:4-9, 2 కొరింథి 2:14, 1 పేతురు 2:21-24). ఆయనను నమ్మి, పశ్చాత్తాపపడి తిరిగి జన్మించిన వాడు రక్షించబడతాడు (యోహాను 3:3-8, 16, 10:28). క్రీస్తు పరిపూర్ణ మానవుడు, మానవులందరూ కూడా పరిశుద్ధుడు మరియు విమోచకుడైనటువంటి ఆయన ద్వారా, ఆయనలో పరిపూర్ణులుగా తీర్చబడగలరు (హెబ్రి 2:11, 10:10, 14, 13:12).

### పాపము (Sin)

పాపము బహిర్గతం చేయబడిన ఒక నిజమైన భూతము. పరలోకంలో సాతనుతో ప్రారంభమై, ఏదేను వనంలో ఆదాము హద్దుమీరి తప్పిదము చేయునట్లు ప్రేరేపించి, దేవుడు నిషేదించిన ఫలములు తిని దేవుని స్పష్టమైన ఆజ్ఞను మీరునట్లు చేసినది (ఆదికాండము 3:6, 17). ఆ విధంగా పాపము దేవుని ధర్మశాస్త్రమునకు మనఃపూర్వక తిరుగుబాటు యై యున్నది (నిర్గమకాండము 35:19, కీర్తనలు 51:3, హెబ్రి 4:7, 10:26, 13:18, 2 పేతురు 3:5). దీనిని ధర్మశాస్త్రానికి విరుద్ధమైనదిగా (రోమా 3:20, 4:15, 5:13, గలతీ 3:19, 1 తిమోతి 1:9), అపరాధముగా (కీర్తనలు 119:158, ఎఫెస్సీ 2:1, 1 యోహాను 3:4) అవిధేయతగా (రోమా 8:7, తీతుకు 1:16, 3:3, 1 తిమోతి 1:9, 1 పేతురు 2:7,8) మరియు తిరుగుబాటుగా (కీర్తనలు 78:8, విలాపవాక్యములు 1:18, 3:14, దానియేలు 9:5) నిర్వచించవచ్చు. అపనమ్మకము కూడా పాపమే(యోహాను 3:18, తీతుకు 1:15, 1 యోహాను 2: 22-24, ప్రకటన 21:8).

మానవుడు దేవదూతల వంటి వాడు కాదు, అతడు ఒక వంశము లేదా ఒక జాతి అయి ఉన్నాడు కావున ఆదాము చేసిన పాపము మానవజాతి అంతటికి సంక్రమించినది (రోమా 5:12). మానవులందరు పాప స్వభావము వలన జన్మించినవారే కావున పాపము సహజమైన అభిలాష అయినది (కీర్తనలు 51:5, 58:3, ఎఫెస్సి 2:3, 1 యోహాను 1:8). యేసుప్రభువు తల్లియైన మరియతో సహా ఏ ఒక్కరూ మినహాయించబడలేదు. ఏ బేధము లేదు అందరూ పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23). పాపము రెండు రకములుగా ఉండును. (1) మానవునిలో మొదటినుండి తిరుగుబాటు చేయు స్వభావము కలిగియుండుట (రోమా 6:6, ఎఫెస్సీ 2:3,) (2) అపరాధ క్రియలు (ఎఫెస్సీ 2:1, కొలస్సీ2:13). పాపము హృదయములో జనించి ఆలోచన ద్వారా, మాట ద్వారా లేదా క్రియ ద్వారా బయటికి వచ్చును (ఆదికాండము 6:5, మత్తయి 15:19). పాపము నిమిత్తమై దేవుడు మానవునిపై విధించిన శిక్ష అంతము లేని మరణము (రోమా 6:23). శుభవార్త యేమనగా, యేసుక్రీస్తు చిందించిన రక్తం వలన, సిలువ మరణం పొంది, మృత్యుంజయుడై లేచినందునందువలన మనకు పాపవిమోచన కలిగింది (రోమా 5:15-19, హెబ్రి 9:22). ఆయన కృప వల్ల క్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా మన తప్పిదములన్నియు క్షమించబడెను. పాత మనిషి పాపపు స్వభావము సిలువ వేయబడెను. తీర్పు విషయంలో మానవుని తప్పిదములన్నియు క్షమింపబడి కడిగివేయబడినవి (రోమా3:28-30, 5:1, ఎఫెస్సి 2:5, 13-18). శుద్ధీకరణ విషయంలో సహజంగా మానవునిలో పాతుకుపోయి ఉన్న పాపపు స్వభావము పెరికివేయబడి మరియు తొలగింపబడినది (రోమా 6:6, గలతీ 2:20, 5:24, 6:14, కొలస్సీ 3:3-10). శుద్ధీకరించబడిన విశ్వాసి పాపము నుండి విడుదల పొందును ( యోహాను 8:36).

### శరీర కార్యములు (Works of the Flesh)

శరీర కార్యములు స్పష్టముగా వివరించబడినవి. అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహములు, మత్సరములు, క్రోధము, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు,

అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి (గలతీ 5:19-21). అపొస్తలుడైన పౌలు 30 రకాలైన సాధారణ శరీరక కార్యములు వివరించాడు. 1. వివాహమునకు ముందుగాని, వివాహము అయిన తరువాత గాని, చేయు చెడు సంబంధమైన వాంఛలు ఇంద్రియ సుఖాసక్తి, లైంగిక వ్యామోహం జారత్వముతో పోల్చబడినవి. పరస్త్రీ లేక పరపురుష వ్యామోహం, అవినీతి, అపరిశుద్ధత, అవిశ్వాసం ఇవన్ని కూడ శారీరక వాంఛల యొక్క రకములు. అబద్దపు మతముల ద్వారా సైతానిక తప్పుత్రోవలు ఆత్మీయ మోసము మొదలగునవి పాపపు జాబితాలోనివే, అవి విగ్రహారాధన, అభిచారము, మంత్రజాలం, చిల్లంగితనము, తంత్రం, సోదె చెప్పడం, హస్త సాముద్రికం, వేషధారుల మూఢ నమ్మకాలు మరియు అభ్యాసాలు. 3. ఓర్వలేని మరియు పగతో నిండిన ఆత్మనుండి వచ్చే పాపములు అసహ్యించుకొనుట, శతృత్వాలు, ఆగ్రహం, అసూయ, అదుపులేని కోపము, హత్యలు (హృదయంలో యోచించుకున్న విధంగా), చేదైన వ్యాజ్యములు, భిన్నాభిప్రాయములు, వదంతులు (చెప్పుడు మాటలు), తప్పుత్రోవలు, మత్సరములు, మద్యపానాసక్తి, ముఠాకక్షలు, దూషణ, తిరస్కారములు , నిర్భంధాలు, అరాచకాలు.

అపొస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక 5 వ అధ్యాయములో ఇచ్చిన శరీర కార్యముల జాబితా పాపముల యొక్క పూర్తి జాబితా కాదు. ఇంకనూ స్పష్టముగా, తేటతెల్లముగా తెలియచేయని అనేకమైన శారీరక మరియు ఆత్మ సంబంధమైన సున్నిత పాపములైనటువంటి దురాశ, పరుల సొమ్ము ఆశించుట, దొంగిలించుట, అతిశయించుట, వ్యర్ధ ప్రసంగములు చేయుట, బలులు అర్పించుట, లేనివాటిని కల్పించి చెప్పుట, కించపరచుట, రహస్యముగా మాటలాడుట, చెడుగా మాటలాడుట మొదలగునవి. అపొస్తలుడైన పౌలు ఆ విధంగా పాపముల జాబితా వాక్యములను జతపరిచాడు. ఈ పాపములను పౌలు సంఘము యొక్క అవధానములోనికి తీసుకునిరావడం మరియు సంఘము వాటిని ప్రత్యేకముగా గుర్తించుట యొక్క ఉద్దేశ్యము యేమిటి అనగా మనలను నాశనం చేసేటటువంటి పాపస్వభావము పట్ల మరి యెక్కువ వివేకము కలిగి, క్రీస్తు ద్వారా పాపముల కొరకైన దేవుని విమోచన కొరకు సిద్ధపడుటకును అపొస్తలుడైన పౌలు వీటిని సంఘము దృష్టికి తీసుకుని రావలసి వచ్చింది. శక్తివంతమైన శరీర కార్యములనుండి విడుదల పొందడం అనేది మతపరమైన సిద్ధాంతములు, అభ్యాసముల వల్ల లభించదు గాని, దేవుని వాక్యము మరియు దేవుని ఆత్మ ద్వారా శుద్ధి చేయబడటం ద్వారా మాత్రమే లభించును(గలతీ 5:16-18, 24, 1 థెస్స 5:23, 2 థెస్స 2:13). పరిశుద్ధాత్మ ద్వారా విశ్వాసమూలముగా స్వీకరించబడిన యేసుక్రీస్తు రక్తము మాత్రమే మనకు విమోచన కలుగజేయును! ఒక విశ్వాసి పాపమునుండి విడుదల మరియు పాపము మీద విజయము పొందాలంటే పూర్వపు మనిషి లేదా పాత స్వభావము సిలువ వేయబడాలి (యోహాను 8:6, రోమా 6:6, 8:1-6, గలతీ 2:20, 5:24, 6:14, ఎఫెసీ 4:22-24, కొలస్స 2: 11-12). ఇంకను, దేవుని వాక్యం ప్రకారము, “ఆత్మానుసారంగా నడుచుకొనుచు”, అనుదినము పరిశుద్ధపరచబడుట ద్వారా పాత మనిషి సిలువ వేయబడును (గలతీ 5:16, 25, 2 తిమోతి 2:21-23).

## కృపగల పాపవిముక్తి కార్యము (Salvific Work of Grace) :

**ధృఢనమ్మకము (Conviction)** అనేది పరిశుద్ధాత్మ ద్వారా దేవుని న్యాయమైన తీర్పు వలన మానవునికి బయలుపరచబడుతుంది. ఈ ధృఢ నమ్మకము ద్వారా రక్షింపబడని ఆత్మలు లేదా జనులు దేవుని యెదుట వారు పాపులని గ్రహించి, వారి పాపములను అంగీకరించి, పరిశుద్ధుడు మరియు నీతిమంతుడైన దేవునికి వారు దూరమయ్యారని గ్రహించగలుగుతారు (యెషయా 6:1, యోహాను 6:44, అపొ.కార్యములు 2:37,38). పరిశుద్ధాత్మ కార్యము ద్వారా మాత్రమే నిజమైన పశ్చాత్తాపము కలుగును (యోహాను 16:7-15, 1 కొరింథి 12:3, యోహాను 8:32, 14:6 కూడా చూడండి).

**పశ్చాత్తాపము లేదా మారుమనస్సు** (**Repentence**) అనునది దేవుని యెదుట ఒకని పాపములు ఒప్పుకొనజేయు క్రియ. పాపములు ఒప్పుకొని వాటిని విడిచిపెట్టుటకు అంగీకరించి తన పూర్ణ మనస్సుతోను, ఆత్మతోను, బలముతోను క్రీస్తు వైపు తిరుగుట. నిజమైన పశ్చాత్తాపము దైవానుసారమైన దుఃఖము వలన కలుగును (2 కొరింథి 7:9,10). మారుమనస్సుకు తగిన ఫలము ఫలించుట “మారుమనస్సుకు తగిన క్రియలు” ద్వారా పశ్చాత్తాపము తెలియచేయబడుతుంది (మత్తయి 3:8, రోమా 6:2). మారుమనస్సు యొక్క ప్రక్రియ నీళ్లలో బాప్తిస్మము ననుసరించవలసి ఉంది (క్రింద చూడండి) (మార్కు 1:4,5,15, లూకా 13:3, అపొ.కార్యములు 3:19, 5:30,31, 1 యోహాను 1:9). సమాధానము కొరకు మారుమనస్సు అనుభవము అవసరము.

**సమాధానము (Justification)** అనేది దేవుని యెడల మంచి మనస్సాక్షి కలిగియుండుటగా చెప్పబడుతుంది. యేసుక్రీస్తు ప్రాయశ్చిత్తంగా చిందించిన రక్తము ద్వారా ఇది సాధ్యపడుతుంది. పశ్చాత్తాపము ఒక పాపి తప్పిదములు క్షమించుటకు ఇది దేవుని యొక్క క్రియ అయి ఉన్నది. పశ్చాత్తాపము, విశ్వాసము యొక్క ఫలితమే ఈ సమాధానము ( రోమా 8:1, 2, 3:23-26, 1 వ యోహాను 1:7). క్షమించబడిన వ్యక్తి ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుంటాడు

(5:1,2). ఈ క్షమాపణ నూతన జన్మకవసరమైన క్షమాపణను సూచిస్తుంది.

**పునర్జన్మ ( Regeneration)** అనేది పరిశుద్ధాత్మ ద్వారా విశ్వాసి హృదయంలో నూతన జీవితాన్ని సృష్టించే దేవుని క్రియ. ఇది ఖచ్చితంగా వెను వెంటనే జరిగే ప్రక్రియ. మానవుడు ఆదాము వల్ల త్రోవ తప్పి పాపములో చనిపోయాడు. యేసుక్రీస్తు ప్రాయశ్చిత్త బలి ద్వారా ఆయన యందు విశ్వాసముంచిన యెడల అతడు తిరిగి జన్మించును (ఎఫెస్సీ 2:1, 4, 5, కొలస్సీ 2:13, 14, యోహాను 5:24). పునర్జన్మ నూతన జన్మకు సమానము ( "తిరిగి జన్మించిన" అనుభవము).

**తిరిగి జన్మించుట (Born again)** అనేది నూతన జన్మకు మరొక పదము. ఈ అనుభవములో విశ్వాసి నూతన సృష్టియై, దేవుని బిడ్డగా మారతాడు. ఈ నూతన జన్మ ద్వారా ఒక వ్యక్తి దేవుని రాజ్యములో పాలి భాగస్థుడవుతాడు. నీవు తిరిగి జన్మించాలి అని యేసుక్రీస్తు వారు చెప్పియున్నారు ( యోహాను 3:3-8, 1 పేతురు 1:23). పరిశుద్ధపరచబడే అనుభవం కొరకు ముందుగా అవసరమైన షరతు ఈ నూతన జన్మ.

**ఆత్మ ఫలము (Fruit of the Spirit)** దైవ సంబంధమైనది. దేవుని యొక్క జీవము తిరిగి జన్మించిన విశ్వాసి హృదయంలో పోయబడింది. ఆత్మ ఫలము యేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము (గలతీ 5:22, 23). మన శరీర కోర్కెలను నెరవేర్చుకొనుటకు కాక ఆత్మానుసారంగా నడచుకొనుటకు లేఖనాల ద్వారా బోధించబడ్డాము (గలతీ 5:16, ఎఫెస్సీ 5:9, ఫిలిప్పీ 1:11).

**దైవ సంబంధమైన స్వస్థత(Divine Healing)** అందరి కొరకు ప్రాయశ్చిత్తంలో పొందుపరచబడింది. సిలువలో యేసుక్రీస్తు పాపపరిహారార్ధబలియాగము వలన మనిషి అంతటికి అతని శరీరముతో సహా స్వస్థత అనుగ్రహించబడింది. ఈ దైవ సంబంధమైన స్వస్థత మందులు లేదా ఆపరేషన్ సామర్ధ్యము వల్ల కాకుండా విశ్వాసము వలన ప్రభావితం చేయబడి దేవుని వలన స్వస్థత కలుగుతుంది కాబట్టి దేవుని నామము స్తుతించబడుతుంది. " నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు, నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు"(కీర్తనలు 103:2,3, యెషయా 53:4, 5, మత్తయి 8:17, 2 పేతురు 2:24, యాకోబు 5:14-16).

**తదుపరి కృప(Subsequent Grace)** శుద్ధీకరణ లేదా పరిశుద్ధపరచబడటం అనేది విశ్వాసము ద్వారా తిరిగి జన్మించినటువంటి వ్యక్తి హృదయంలో జరిగే రెండవ ఖచ్చితమైన పని. పరిశుద్ధపరచబడటంలో విశ్వాసి యొక్క శరీర స్వభావము చెరిపివేయబడిన (పాత మనిషి లేదా పాత స్వభావము సిలువ వేయబడటం) కారణంగా విశ్వాసి ఇక ముందెన్నడూ పాపము వైపు మొగ్గు చూపుట గాని, అభిలాష కలిగి యుండుట గాని చేయక, పరిశుద్ధపరచబడే కార్యక్రమంలో పాపము చేయాలనే కోరిక తొలగిపోతుంది (హెబ్రీ 10:10, 13:12,13, రోమా 6:1-6, 1 థెస్స 4:3, 2 థెస్స 2:13, 1 పేతురు 1:2). పరిశుద్ధపరచబడే కార్యక్రమంలో విశ్వాసి దేవుని వాక్యమును అనుసరించి, పరిశుద్ధాత్మకు అనువైన జీవితం జీవించుటకు ఆమె లేదా అతని శరీరమును క్రీస్తుకు అప్పగించుకొనును. పరిశుద్ధాత్మలో బాప్తిస్మము కొరకు ఈ శుద్ధీకరణ అనేది ముందుగా అవసరమైన షరతు.

**పరిశుద్ధత (Holiness)** శుద్ధీకరణ లేదా పరిశుద్ధపరచబడటం యొక్క ప్రతిఫలమే. పరిపూర్ణుడైన యేసుక్రీస్తు స్వభావమును ఆశించి, ఆయనను వెంబడించే విషయంలో అనుసరించవలసిన నిష్కళంకము మరియు కృప గా ఈ పరిశుద్ధతను గురించి చెప్పబడుతుంది (మత్తయి 5:48, 2 కొరింథి 7:2). పరిశుద్ధులగుటకు దేవుడు మనలను పిలిచాడు (1 థెస్స 4:7). "నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి"(1 పేతురు 1:15, 16). అందరితో సమాధానమును, పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి, పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు ( హెబ్రీ 12:14, లూకా 1:74, 75, 2 కొరింథి 7:1, తీతుకు 2:11, 12, ఎఫెసీ 1:4, 4:13, 24). "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణుని"గా చేయాలనే ఆశను పౌలు వ్యక్తం చేసాడు ( కొలస్సీ 1:28). కళంకమైనను, ముడతయైనను, అట్టిది మరేదైనను లేనటువంటి మహిమగల పరిశుద్ధ సంఘము కొరకు క్రీస్తు తిరిగి వచ్చుచున్నాడు (ఎఫెసీ 5:27, కీర్తనలు 45:9-13).

**క్రైస్తవ పరిపూర్ణత (Christian Perfection)**

విశ్వాసి యొక్క పరిపూర్ణతే సువార్త యొక్క ఉద్దేశ్యము మరియు పిలుపు అయి ఉన్నది (మత్తయి 5:48, యోహాను 8:36, 2 కొరింథి 13:11, కొలస్సీ 1:22, హెబ్రీ 6:1, యాకోబు 1:4, యూదా 1:24). నిష్కళంకము మరియు పరిపూర్ణతకు ముందుగా ఉన్నటువంటి విమోచన మరియు కృప ప్రస్తుత ప్రపంచంలో ప్రవేశపెట్టబడినది (తీతుకు 2:11-14). క్రీస్తు తన రక్తమును చిందించి, విశ్వాసులు క్రీస్తు శరీరములో వ్యక్తిగతముగాను మరియు సంఘముగాను (మత్తయి 5:48,

యోహాను 17:20-23, 2 కొరింథి 13:9, కొలస్సీ 1:28, ఎఫెస్సీ 1:10, 2:14-22, 4:11-16, 5:27, ప్రకటన 19:7-8) తన యందు పరిపూర్ణులు కావలెనని తన ప్రాణం ధారపోసెను (హెబ్రీ 10:1, 14, 13:21). ఈ మహిమ గల అనుభవమే "క్రైస్తవ పరిపూర్ణత"గా పిలువబడింది. ఇది పరిశుద్ధాత్మ వలన క్రీస్తు కృప ద్వారా, కృపలో సంపాదించబడింది. ఈ పరిపూర్ణత అనుగ్రహము దేవుని మహిమపరచును గాని మనుష్యుడ్ని కాదు.

క్రైస్తవ పరిపూర్ణత సంపూర్ణ పరిపూర్ణతకు సమానము కాదు అనే విషయాన్ని మనము అర్థం చేసుకోవాలి. ఎందుకనగా దేవుడు ఒక్కడు మాత్రమే సంపూర్ణముగా పరిపూర్ణుడై యున్నాడు ( నిర్గమ 9:14, 1 సమూయేలు 2:2, 1 దినవృత్తాంతములు 17:20, యోబు 11:7, మార్కు 10:18). క్రైస్తవ పరిపూర్ణత చట్టపరమైన షరతులకంటె అధికముగా నీతిపరమైన షరతులతో లేఖనాలలో నిర్వచించబడి విశదీకరించబడింది. దేవునితో ఖచ్చితమైన లేదా పరిపూర్ణమైన సంబంధము ద్వారా కృపచేత సంపాదించబడేదే ఈ క్రైస్తవ పరిపూర్ణత. ఇది "పరిపూర్ణ ప్రేమ " నుండి చిగురించి వ్రేళ్లూనే విధంగా ఉంటుంది (మత్తయి 5:44-48, 1 కొరింథి 1:1-13, 1 యోహాను 2:5, 4:12, 17). క్రైస్తవ పరిపూర్ణత ప్రాముఖ్యంగా ప్రేమలో భాగమై పరిశుద్ధాత్మ ద్వారా మన హృదయంలో కుమ్మరింపబడుచున్నది (1 దినవృత్తాంతములు 28:9, 2 దినవృత్తా 15:17, 16:9, 19:9, రోమా 5:5, హెబ్రీ 10:22). ఆ ప్రకారమే ఒక విశ్వాసి మానసిక ఇబ్బందుల వల్ల, మరచిపోయే స్వభావం వల్ల, అనారోగ్యానికి గురి కావడం వల్ల, కోపంతో రగిలిపోవడం వలన, కలవరం చెందుట మరియు ఇతరమైన వాటివలన తప్పు చేయవచ్చును అయినప్పటికి అవి ఉద్దేశ్యపూర్వకంగా దేవుని చిత్తానికి వ్యతిరేకంగా తిరుగుబాటు మరియు అవిధేయతగా ఎంచబడవు (రోమా 8:33, ఎఫెసీ 4:26, హెబ్రీ 10:26). అందుచేత మానవుని స్థితిని బట్టి దేవునితో మరియు తన తోటి సహవాసులతో ఉన్న పరిపూర్ణ సంబంధాన్ని తక్కువ చేయవలసిన అవసరం లేదు.

ఇంకనూ శుద్ధీకరణలో అభివృద్ధి మరియు పరిపూర్ణతలో ఎక్కువ మహిమకు చేరుకోవడమే క్రీస్తులో పరిపూర్ణత. పవిత్రపరచబడిన వ్యక్తి దేవుని ఆత్మవలన పరిపూర్ణుడుగా మార్చబడి, క్రీస్తు యొక్క పోలికలో "మహిమనుండి మహిమకు మార్చుబడతాడు (2 కొరింథి 3:18). పరిశుద్ధపరచబడిన విశ్వాసులు "దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి" చేసుకోవలసిందిగా బోధించబడ్డారు (2 కొరింథి 7:1). శుభవార్త యేమనగా "క్రీస్తు ప్రత్యక్షమగునని, మనము ఆయన వలె ఉండబోవుచున్నామని మనకు తెలుసు" (1 యోహాను 3:2, ఎఫెస్సీ 5:27).

**పట్టుదల (Perseverance)** క్రైసవ విశ్వాస జీవితంలో కష్టాలు, ఇబ్బందులు, వ్యతిరేకతలు సవాలుగా నిలిచినప్పటికి, క్రీస్తు సువార్తకు విధేయత కలిగి జీవించే కృప ఈ పట్టుదలలో ఉంటుంది ( 2 తిమోతి 2:3,4). అయినప్పటికి ఈ పట్టుదల అనే పదము బైబిలు గ్రంథం తర్జుమాలలో ఒక్కసారి మాత్రమే వాడబడింది ( ఉదా: కింగ్ జేమ్స్ వెర్షన్‌లో ఎఫెసీ 6:18), దీనికి దగ్గర సంబందము ఉన్నటువంటి అనేక పదాలు ఉన్నాయి అవి నిలిచియుండుట (యోహాను 15:4,5, 7-9), సహించుట (మత్తయి 10:22), కొనసాగించుట (యోహాను 8:31, 32) స్థిరత్వము (హెబ్రీ 3:14, 1 పేతురు 5:8-9, 2 పేతురు 3:17), ఓర్పు (లూకా 21:19), అధిగమించుట (ప్రకటన 2:7, 11, 17, 26; 3:5, 12, 21, 21:7). ఇక్కడ చెప్పబడిన ప్రతి పదములోను క్రీస్తును వెంబడించేవారి విశ్వాస పోరాటమును గురించి స్పష్టముగా సూచిస్తున్నాయి. అందువలన పట్టుదల అనేది విశ్వాసికొరకు దేవుడు చేసే క్రియ కాదు గాని విశ్వాసి క్రీస్తు ఆజ్ఞలపట్ల జవాబుదారియై, ఆయన వాక్యమందు మరియు ఆయన కృపయందు ముందుకు సాగిపోయే చర్య అయి ఉన్నది.

ఈ పట్టుదల గురించి జాగ్రత్తగా ఆలోచించినట్లయితే రెండు ప్రశ్నలు దీనిని గురించి ఉత్పన్నమవుతాయి (1) దేవుని పాత్ర యేమిటి? (2) మానవుని పాత్ర యేమిటి? ఫిలిప్పీ 2:13 చెప్పినట్లు మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసుకొనుటకును తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే. కాని ఈ కార్యము మనలో ఎలా నెరవేర్చబడుతుంది? ఆయన కృప వల్లనే. పౌలు చెప్పున్నాడు, మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు (ఎఫెసీ 2:8-9) మరియు ఇదే కృప మరొక చోట ఈ విధంగా బోధిస్తుంది " మనము భక్తి హీనతను ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి, శుభప్రధమైన నిరీక్షణ నిమిత్తము అనగా మహా దేవుడును మన రక్షకుడైన యేసుక్రీస్తు మహిమ యొక్కప్రత్యక్షత కొరకు ఎదురు చూచుచు, ఈ లోకములో స్వస్థ బుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకు చుండవలెనని మనకు బోధించుచున్నది" (తీతుకు 2:11-13). ఇక ముందుకూడా శక్తి గలిగిన దేవుని కృప తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులుగా నిలువబెట్టును (యూదా 1:24). దేవుడు మానవుని కొరకు అనుగ్రహించిన కృపను విశ్వాసముతో అంగీకరించాలి అనే విషయాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది (రోమా 10:9-10). మానవుడు దేవునితో నడచుట మొదలు పెట్టినపుడు అతని విశ్వాసము రూపాంతరము చెందుటలో సందిగ్ధ స్థితి ఉంటుంది కాని దేవుడు అతనికి అనుగ్రహించిన రక్షణ కృప వైపు తిరిగి నీకు ఆధారమైనటువంటి దేవుని కృపను వెదకాలి (మత్తయి 7:7-11, 21-27, లూకా 8:15, 11:28, యోహాను 14:15, 23, యూదా 24) మానవుని పట్టుదల అతడు ప్రభువుతో

నడవడానికి ఆతను కొనసాగించే ఆశమీద అధారపడి ఉంటుంది (యోహాను 8:31, కొలస్సీ 1:23, యూదా 21). ఇంకా ఒరిజినల్ న్యూ టెస్టమెంట్ పదము అయినటువంటి **sozo** గురించి చూపించబడింది, ఈ పదము రక్షించుటకు అనే అర్థాన్ని సూచిస్తుంది. ఈ పదము "నేను రక్షించబడ్డాను", "నేను రక్షింపబడుచూ ఉన్నాను" "నేను రక్షింపబడుదును" అనే మూడు కాలాల్లో తెలియచేయబడింది. ఆ విధంగా మానవుడు దేవుని రాజ్యములో చేరడానికి ఇష్టపడి, ముందుకు కొనసాగుటకు "బలవంతము" చేయబడి పట్టుదలగా అన్ని విలువలను పాటించి, చివరిగా రక్షింపబడును (లూకా 9:23, 16:16).

క్రీస్తులో ఓర్పు సహనము కలిగి ఆయనలో నిలిచియున్నట్లయితే దాని ఫలితము నిత్యరాజ్యమే. క్రైస్తవుడు దేవుని కృపను వెదకి ఆయన వాక్యమునకు విధేయులై జీవితాన్ని కొనసాగించాలనే నిర్ణయానికి నిత్య జీవము యొక్క వారసత్వము కట్టుబడి ఉంటుంది. మనము "ఇష్టపూర్వకంగా విధేయత " చూపి (యెషయా 1:19) "మంచి మనస్సాక్షి కలిగి జీవించ" వలసి ఉంది (హెబ్రి 13:18). అపొస్తలుడైన యోహాను వ్రాసిన ప్రకారం క్రీస్తు బోధయందు నిలిచి యుండని వాడు దేవుని అంగీకరింపనివాడు, దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవము లేని వాడు (2 యోహాను 9, 1 యోహాను 5:12 ). పట్టుదల కలిగి తమ జీవితాలను దేవుని కొరకు కొనసాగించని వారికి తీర్పు ఏదనగా నిత్య నాశనము మరియు దేవుని నుండి ఎడబాటు ( మత్తయి 25:41-46, హెబ్రి 10:26-27).

## అభ్యాసము చేయవలసినవి (Practical Graces )

**తిరిగి ఇచ్చుట (Restitution)** అనగా అన్యాయముగా తీసుకున్న ఏదైనా ఒక వస్తువును స్వంతదారునికి తిరిగి ఇచ్చివేయుట లేదా అన్యాయము చేయబడిన వ్యక్తి తృప్తిపరచబడుట. ఈ క్రియ ఒక్కటే మనిషిని రక్షించదు గాని అతని హృదయము యొక్క నిజమైన పశ్చాత్తాపమును సూచించును. ఈ రెస్టిట్యూషన్ వల్ల విశ్వాసి యొక్క సాక్ష్యము బలపడి దేవుని నామానికి మహిమ కలుగుతుంది. తప్పు చేసిన వారితో సమాధానం పడటానికి కూడా ఇది అవకాశమిస్తుంది. ఇది ప్రేమ యొక్క ధర్మశాస్త్రాన్ని నెరవేర్చును (రోమా 13:8). కొన్ని సందర్భాలలో మనస్సు నొప్పించకుండా లేదా హాని జరగకుండా ఉండటానికి ఇది సంఘ కాపరి యొక్క గైడెన్స్‌తో చాలా జాగ్రత్తగా చేయవలసి ఉంటుంది.

**విశ్రాంతి (Sabbath)** పాత నిబంధన గ్రంధము యొక్క పరిశీలనలో విశ్రాంతి దినము (7 వ దినము) నియమింపబడి క్రీస్తులో విశ్వాసియొక్క ఆత్మీయ విశ్రాంతిని సూచించేదిగా క్రొత్త నిబంధన క్రింద స్థాపింపబడింది. పాత నిబంధన గ్రంధము కోరేది విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించాలి అనే ఆజ్ఞ ఇప్పుడు విశ్వాసి క్రీస్తులో ప్రతి దినము "పరిశుద్ధులుగా ఉండుడి" అనే ఆజ్ఞగా మార్చబడింది. ఆదివారము విశ్రాంతి దినము కాదు గాని పరిశుద్ధులందరూ కలసి ఒక సహవాసముగా కూడి ప్రత్యేకమైన అటెన్షన్ తో దేవుని ఆరాధించుటకొరకు ఏర్పాటు చేయబడింది (హోషేయ 2:11, కొలస్సీ 2:16,17, రోమా 14:5,6, హెబ్రి 4:1-11).

**మాంసములు మరియు పానీయములు (Meats and Drinks)** పాత నిబంధన గ్రంధములోని వివిధ మాంసములు, పానీయములకు విరుద్ధంగా ఉన్న కొన్ని నిషేధములు క్రొత్త నిబంధన సంఘము వరకు విస్తరింపబడలేదు. ఆయన కృపా నిబంధనను బట్టి మోషే శాసనమును క్రీస్తు సిలువలో మేకులతో కొట్టివేసెను (కొలస్సీ 2:13-17, ఎఫెస్సీ 2:15, హెబ్రి 9:8-11). ఒకడు యేమి తినినను యేమి త్రాగినను (మత్తును కలిగించే పానీయాలు మినహాయించి) అది అతని అంతరాత్మకు సంబంధించిన విషయము మరియు అది దేవుని రాజ్య స్వభావమును, సిద్ధాంతమును భంగపర్చనేరదు (14:17). అయినను లేఖనముల యెడల శ్రద్ధ కలిగి, ఏది చేసినను అది దేవుని మహిమార్థమై చేయాలి (రోమా 14:2, 1 కొరింథి 8:8, 1 తిమోతి 4:1-5).

**దశమభాగము మరియు కానుకలు ఇచ్చుట (Tithing and Giving)**

దశమభాగము అనగా ఒకడు తన అభివృద్దిలో నుండి దశమ భాగమును ప్రధాన యాజకుడైనటువంటి క్రీస్తుకు అర్పించుట. ఇది అబ్రహాముతో స్వచ్చందంగా ప్రారంబించబడి మోషే ధర్మశాస్త్రము క్రింద క్రీస్తు ద్వారా కొనిపోబడి నూతన నిబంధన సంఘము యొక్క క్రమశిక్షణయై యున్నది (మత్తయి 23:23). దశమభాగములు దేవుని మందిరములోనికి తేబడి మందిరపు నిధియొక్క బాధ్యత కలిగియున్న సంఘాధినేతలచే సక్రమంగా పంచబడుతుంది (మలాకీ 3:10). మనఃపూర్వకంగా ఇచ్చే కానుకలు ప్రోత్సాహపరచబడి గౌరవించబడతాయి. ఈ భూమి మీద సంఘము ద్వారా ఆయన పని జరిగించుట కొరకు దశమభాగములు మరియు కానుకలు మందిరములోనికి తీసుకొని రావడం అనేది దేవుని ప్రణాళికయై యున్నది. దేవుడు మాకు అప్పగించిన పనిలో మంచి గృహనిర్వాహకులుగా ఉండుటకు లేఖనాలలో మేము కోరబడినాము (ఆదికాండము 14: 18-20, లూకా 11:42, 1 కొరింథి 16:2, 2 కొరింథి 9:6-9, హెబ్రి 7:1-21).

**ఒట్టు పెట్టుకొనుట లేదా ప్రమాణము చేయుట (Swearing and Profanity)**

ఇది నూతన నిబంధన యొక్క ఆత్మకు విరుద్ధమైనది. " నా సహోదరులారా, ముఖ్యమైన సంగతి యేదనగా ఆకాశము తోడని గాని భూమి తోడని గాని మరి దేని తోడని గాని ఒట్టు పెట్టుకొనక, మీరు తీర్పు పాలు కాకుండునట్లు అవునంటె అవును కాదంటె కాదు అని ఉండవలెను" (యాకోబు 5:12 ). మరియు యేసు ఈ విధంగా చెప్పెను, "నేను మీతో చెప్పునది యేమనగా ఎంతమాత్రము ఒట్టు పెట్టుకొనవద్దు; మీ మాట ఔనంటే ఔను కాదంటె కాదు అని ఉండవలెను, వీటికి మించునది దుష్టునినుండి పుట్టినది" (మత్తయి 5:34, 37, నిర్గమ 20 : 7 కూడా చూడండి). సత్యమును ధృఢపరచుట చాలును. ఇది లౌకికమైన న్యాయస్థానములో కూడా ఆమోదయోగ్యము. ప్రమాణము చేయుట అనేది దేవుని బిడ్డల జీవితాలలో అపవిత్రతను తీసుకువచ్చును (మత్తయి 15:18, 19, ఫిలిప్పీ 1:27, 3:20, 1 పేతురు 1:15, 2 పేతురు 2:7, యాకోబు 3:8-10).

**మత్తు పానీయములు మరియు మత్తును కలించే మందులు (Intoxicating Beverages and Drugs)**

"ద్రాక్షారసము వెక్కిరింతలు పాలు చేయును మద్యము అల్లరి పుట్టించును దాని వశమైన వారందరు జ్ఞానము లేని వారు" ( సామె 20:1). సారాయి ఇతర మద్యపానముల వినియోగమునకు వ్యతిరేకముగా బైబిలు బోధించుచున్నది ఎందుకనగా నిష్కళంకముగా నిగ్రహముతో యుండుటకు దేవుడు మనలను పిలిచాడు (1 పేతురు 5:8, 1 థెస్సలోనీ 5:6, తిమోతి 3:2, తీతు 2:2). విశ్వాసులు అపవాదికి స్థానం కల్పించకుండునట్లు దేవుని వాక్యం చేత బోధించబడ్డారు. అందుచేత మితముగా కాని, సమూహముగా కాని కలసి త్రాగినప్పుడు, ఏదో ఒక సమయంలో విరోధికి అవకాశమిచ్చి, విశ్వాసులు వారి విశ్వాసమునుండి పూర్తిగా దూరమైపోతారు (ఎఫెస్సి 4:2, మరియు యెష్షయా 28:17, 1 కొరింథి 5:11, 6:10, గలతి 5:21). ఎక్కువగా చెప్పబడేది యేమిటంటే మత్తు పానీయములు మత్తు మందులతో సమానము అనే నిజం. పొగాకుతో చేసిన చుట్ట, బీడి, సిగరెట్టు, గంజాయి, నల్లమందు, మెరువాన, కొకైన్ తదితర మత్తు పదార్ధములు వాడుట వలన శరీరం బలహీనపడిపోయి, పవిత్రగ్రంధములోని క్రీస్తు సిద్ధాంతములను, బోధనలను ఆకళింపు చేసుకొనే స్థితిని కోల్పోవును. ఈ పదార్ధములు శరీరమును మలినపరచి ప్రతికూల గుణంతో క్రీస్తు పిలుపుకు నిగ్రహం చూపలేకపోవును (2 కొరింథి 7:1, యెషయా 55:2, 1 కొరింథి 10:31, 32, ఎఫెసీ 5:3-8, యాకోబు 1: 21). వైద్యం నిమిత్తం డాక్టరు యొక్క సూచన, శ్రద్ధ మేరకు మాత్రమే మందులు వాడుట మంచిది.

**అసమానమైన కాడి (Unequal Yoke)**

పరిశుద్ధ గ్రంధమైన బైబిలు దేవుని బిడ్డలు అవిశ్వాసులతో అసమానమైన భారమును కలిగియుండుట గురించి బోధిస్తున్నది. అవిశ్వాసుల సహవాసంతో చేరి రహస్యముగా చేసే ప్రమాణములు మనంతట మనమే కట్టుబడేలా చేసి, దేవుని ఆత్మకు, పవిత్ర గ్రంధము యొక్క బోధనలకు వ్యతిరేకులగునట్లు చేయును (1 కొరింథి 6:14-17). క్రీస్తుకు ప్రధానం చేయబడిన పెండ్లి కుమార్తె వలె మనంతట మనమే క్రీస్తును ఎడబాయని విధేయత కలిగియుండుటకు వాగ్దానం చేయబడ్డాము. "దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను; ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని మిమ్మును ప్రధానము చేసితిని (2 కొరింథి 11:2, యిర్మియా 50:5). సంఘంలో సభ్యులుగా మారే ముందు రహస్య ఒప్పందము రద్దు చేయబడును. యేసు ఈ విధంగా చెప్పెను "నేను బాహాటముగా లోకము యెదుట మాటలాడితిని; యూదులందరూ కూడి వచ్చు సమాజ మందిరములలోను దేవాలయములోను ఎల్లప్పుడును బోధించితిని; రహస్యముగా నేనేమియు మాటలాడలేదు " (యోహాను 18:20).

**పరిశుద్ధాత్మ బాప్తిస్మము మరియు ఆత్మ వరములు (Spirit Baptism and Spiritual Gifts)**

రక్షణ పొందిన విశ్వాసి శుద్ధీకరణ తరువాత పరిశుద్ధాత్మ బాప్తిస్మము తక్షణ అనుభవముగా విశ్వాసి జీవితంలో పోయబడుతుంది. ఈ బాప్తిస్మములో క్రీస్తు ప్రతినిధి, ఆత్మ మూలపదార్ధము (మత్తయి 3:11). శుద్ధీకరించబడిన జీవితము పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందిన వెంటనే భాషలతో మాట్లాడుట ప్రారంభమగును; " అందరూ పరిశుద్ధాత్మతో నిండిన వారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్య భాషలతో మాటలాడ సాగిరి " (అపొ.కా.2:2-4, 10:44-47, 19:1-6 కూడా చూడండి). దేవుని రాజ్యము కొరకు శక్తివంతమైన పరిచర్య చేయుటకు అవసరమైన ఆత్మీయ అధికారము ఈ పరిశుద్ధాత్మ బాప్తిస్మము వలన కలుగును (లూకా24:49, యోహాను 15:26, అపొ.కా. 1:8). సంఘంలో ప్రభావ వంతమైన పరిచర్య చేయుటకు శక్తి కలిగించును (1 కొరింథి 12:12-28, ఎఫెసీ 4:11-16).

**భాషలతో మాట్లాడుట (Speaking in Tongues)** పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఎల్లప్పుడు సహాయపడును. విశ్వాసి "అన్యభాషలు మాట్లాడుటకు" "పరిశుద్ధాత్మ వాక్శక్తి " ననుగ్రహించును ( అపొ.కా.2:4). "అన్యభాషలు" మాట్లాడేవారు

ఆత్మ వరము చేత “వివిధ రకాల భాషలు” మాట్లాడతారు, ఇవి మానవునికి తెలిసిన భాషలలో ఉంటాయి (అపొ.కా. 2:6, 1 కొరింథి 12:10, 14:2). (అన్యభాషలు లేదా మనిషికి తెలిసిన భాషలు) భాషల యొక్క స్పష్టత (మరియు వివరణ) ఎప్పుడూ కూడా దేవుని వాక్యానికి అనుగుణ్యంగా ఉంటుంది (1 కొరింథి 14:26). భాషావరము అవిశ్వాసులకు సూచకమై యున్నది (14:21-23) కాని విశ్వాసి యొక్క క్షేమాభివృద్ధి కొరకు కూడా పనిచేయవలసి ఉంది (4వ వచనము).

**పరిశుద్ధాత్మ వరములు (Gifts of the Spirit)**

పరిశుద్ధాత్మ వరములు నానా విధములుగా ఉన్నవి (1 కొరింథి 12:4-11). ఆత్మ వరములు నూతన నిబంధన సంఘంలో కార్యసాధకమై యుండి, ఆ తరువాత సంఘము పతనము చెందుట మరియు ఆత్మ వరములు క్షీణించుట జరిగినది. అపొస్తలుల తరువాత నాలుగవ శతాబ్దంలో క్రైస్తవ చరిత్రలో ఏర్పడిన చీకటి యుగము తరువాత ఆత్మ వరాల ప్రత్యక్షత (ప్రాముఖ్యంగా భాషలతో మాట్లాడుట) ఉనికిని కోల్పోవడం జరిగింది ( సనాతన క్రైస్తవులకు మరియు మత బేధములు కలిగించువారికి మధ్య సందర్భాన్ని బట్టి ఆత్మ వరాల ప్రత్యక్షత ఉండేది). ఈ చివరి దినాలలో (ప్రాముఖ్యంగా 20 వ శతాబ్దం నుండి) దేవుడు సంఘం ద్వారా ఆయన శాశ్వతమైన ఉద్దేశ్యాన్ని నెరవేర్చుట కొరకు ప్రవచనం ప్రకారం జనులందరి మీద ఆయన ఆత్మను కుమ్మరిస్తున్నాడు( యోవేలు 2:28-32, 3:16-18, అపొ.కా.3:38,39) .

**విశ్వాసులను వెంబడించిన సూచక క్రియలు (Signs following believers)** క్రొత్త నిబంధనలోని సూచక క్రియలు ప్రధానంగా మెస్సయా గా వాగ్దానం చేయబడినటువంటి యేసుక్రీస్తును, ఆయన వాక్యాన్ని ధృఢపరచే ఉద్దేశ్యం కొరకు జరిగించబడ్డాయి. యేసుక్రీస్తు నామములో దేవుని వాక్యాన్ని బోధించడానికి విశ్వాసులు ముందుకు వెళ్లినప్పుడు, ప్రభువు వారితో కూడా ఉండి ఆయన వాక్యాన్ని ఈ క్రింది సూచక క్రియల ద్వారా ధృఢపరచడం జరిగింది (మార్కు 16:15-20). దేవుని వాక్య ప్రకటనను ధృఢపరచుటకు, పాపులను ఒప్పించుటకు మరియు క్రీస్తు సంఘాన్ని వృద్ధి చేయుటకు అద్భుతమైన సూచకక్రియలు జరిగించబడ్డాయి (1 కొరింథి 12:14).

**శాశన పూర్వకమైన ఆదేశములు (Ordinances)**

**నీళ్లబాప్తిస్మము (Water Baptism)** సువార్త యొక్క చర్యగా, సువార్త సేవకునచే తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామమున నీళ్లలో ముంచబడుట. ఇది క్రీస్తు యొక్క ఆజ్ఞయై యున్నది మరియు క్రీస్తు యొక్క మరణం, సమాధి చేయబడుట మరియు తిరిగి మూడవ దినమున లేచుటను చూపిస్తుంది, ఈ విధమైన అనుభవాన్ని విశ్వాసి జీవితంలో ఇది కలిగిస్తుంది (రోమా 6:3-5). పాపమును కడిగివేసే శక్తి ఈ నీళ్లబాప్తిస్మమునకు లేదు గాని దేవుని యెడల మంచి మనస్సాక్షి కలిగియుండుటకు మంచి జవాబు అయి ఉన్నది (1 పేతురు 3:21). ఒక వ్యక్తి తిరిగి జన్మించినపుడు మాత్రమే ఈ నీళ్ల బాప్తిస్మము చెల్లుతుంది (మత్తయి 28:19, మార్కు 1:8-10, 16:15-16, యోహాను 3:22,23, అపొ.కా.10:47, 48, 16:33). నీళ్ల బాప్తిస్మము ఆత్మీయ పునర్జన్మగా గర్తింపబడినది గాని సంఘంలోకి వెళ్లే ద్వారం మాత్రం కాదు.

**ప్రభురాత్రి భోజనం(Lord's supper)** జ్ఞాపకార్థమైన భోజనం, ఇది మన పాపముల నిమిత్తమై యేసుక్రీస్తు త్యాగము మరియు ఆయన చిందించిన రక్తమునకు సాదృశ్యముగా ఉంది. ఇది పవిత్రపరచబడిన భోజనము “నన్ను జ్ఞాపకము చేయుటకై దీనిని చేయుడి” అని యేసు ఆజ్ఞాపించెను(1 కొరింథి 11 :24). పులియని విరిచిన రొట్టె ఆయన శరీరమునకు, ద్రాక్షాఫలము (పులియని ద్రాక్షరసము) ఆయన రక్తానికి సాదృష్యముగా ఉన్నవి. ఈ పవిత్రమైన శాసనమును తమ్మును తాము జాగ్రత్తగా పరిశీలించుకున్న తరువాత, భక్తి శ్రద్ధలతో ఆచరించవలసి ఉంది (1 కొరింథి 10:16, 17, 11:23-30). ఇది సంఘముతో క్రీస్తు యొక్క నిబంధనకు బాహ్య గుర్తుగా ఉన్నది (లూకా 22:20).

**పాదములు కడుగుట (Feet Washing )** సంఘములో శాసనపూర్వకమైన ఆదేశం. ప్రభురాత్రి భోజనం తరువాత క్రీస్తు ఒక తువాలు కట్టుకొని శిష్యుల పాదములు కడిగి, శుభ్రము చేసి ఈలాగు చెప్పెను, మీ ప్రభువును, బోధకుడను అయిన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములు ఒకరు కడుగవలసినదే (యోహాను 13:14). ఇది Middle East లో పాదములు కడుగుట యొక్క సాంస్కృతిక అభ్యాసము వంటిది కాక, ఇది ఆత్మీయ ప్రత్యేకత కలిగి విశ్వాసులచే చేయబడుటకు ఆజ్ఞాపించబడింది (1 తిమోతి 5:10). దాతృత్వము వల్లగాని, మంచి క్రియల వల్ల గాని పాదములు కడుగుట యొక్క ఉద్దేశ్యము నెరవేరదు. సంఘానికి శిరస్సై యున్నటువంటి మన ప్రభువు, బోధకుడు మనకు ఉన్నాడు, మనమందరము ఆయన సేవకులము మరియు ఒకరికొకరము సేవకులమై యున్నాము అనే విషయాన్ని మనం జ్ఞాపకం చేసుకోవడం కొరకు ఇది చేయవలసి ఉంది.

**దైవ సంబంధమైన పవిత్రతలు (Divine Sanctities )**

### పవిత్ర జీవితము (Sanctity of Life)

మానవ జీవితము పవిత్రమైనది ఎందుకనగా మానవుడు దేవుని పోలికలో సృజించబడ్డాడు (ఆదికాండము 1:27). నిర్దోషి ప్రాణమును తీసుకొనుట, గర్భస్రావం, శిశువులను చంపుట, నొప్పి లేకండా డాక్టరు సాయంతో చనిపోవుట, ఒక వంశం మొత్తాన్ని లేదా ఒక జాతిని నాశనం చేయుట మరియు ఆత్మహత్య (స్వయంగా ప్రాణం తీసుకొనుట) ఇవన్నీ కూడా పవిత్ర గ్రంథంలో ఖండితంగా నిషేదించబడినవి. "నరహత్య చేయవద్దు" (నిర్గమకాండము 20:13). ఒక అమాయకుని రక్తం చిందించినట్లయితే అతడు దేవుని యెదుట నిర్దోషిగా ఎంచబడడు ( ఆదికాండము 9:6, సంఖ్యాకాండము 35:30,31, రోమా 13:8-10, ప్రకటన 21:8).

### పవిత్ర వివాహము (Sanctity of Marriage)

యేసు చెప్పెను, సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను, స్త్రీనిగాను సృజించెననియు ఇందు నిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏక శరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరు కాక ఏక శరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచిన వారిని మనుషుడు వేరు పరచకూడదని చెప్పెను (మత్తయి 19:4-6). ఆ ప్రకారం వివాహమనునది స్త్రీ పురుషుల మధ్య మరణం వరకూ విడదీయరాని బంధం (మార్కు 10:2-12, రోమా 7:2) ఆలాగున ఈ బంధం స్త్రీ పురుషుల మధ్య గౌరవమైనదిగా, అత్యున్నతమైనదిగా, దైవ సంబంధమైనదిగా స్థాపింపబడినది (హెబ్రి 13:4). వ్యభిచారము, జారత్వము, విడాకులు, పునర్వివాహము పాపముతో నిండిన అభ్యాసములు. అవి దేవుని న్యాయవిధులను భంగము చేసి కుటుంబమును, గృహమును పాడుచేయును( అశాంతికి గురి చేయును). అయినప్పటికి అపనమ్మకత్వము (వివాహేతర లైంగిక సంబంధములు) పునర్వివాహమునకు, విడాకులకు స్థానములు కావు. అలాంటి వారిని వివాహము చేసుకున్నవారు వ్యభిచారులుగా గర్తించబడతారు (మత్తయి 19:9). అందుచేత భర్త బ్రతికి యుండగా లేదా భార్య బ్రతికి యుండగా వేరొకరిని పెండ్లి చేసుకున్నవారు సంఘములో సభ్యులుగా ఉండుటకు అర్హులు కారు (నిర్గమకాండం 20:14-17, మలాకి 2:14-17, మత్తయి 5:32, 1 కొరింథీ 5:1-5, 6:15-20, 7:2-3).

### శరీర పవిత్రత (Sanctity of the Body)

మన దేహము పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నది కావున మన దేహముతో దేవుని మహిమపరచాలని దేవుని వాక్యం చేత బోధించబడ్డాము (1 కొరింథి 6:20). "ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును" (3:16,17). "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మన శరీరాలను దేవునికి సమర్పించుకోవాలని" (రోమా 12:1). "మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి"(1 కొరింథి 10:31) అని దేవుని వాక్యం చేత బోధించబడ్డాము. వివాహానికి ముందు లైంగిక సంబంధాలు, స్వయం సంపర్కములు, లెస్బియన్ లైంగిక సంబంధాలు బైబిలు గ్రంథంలో ఖచ్చితంగా నిషేదించబడ్డాయి. ఈ విధమైన అభ్యాసములు చేయుటకు వారి రాష్ట్రము అనుమతించినప్పటికి అవి దేవుని దృష్టికి విరుద్ధమైనవి ( రోమా 1:24-28, లేవీ 18:22-23, 20:10-21). మూఢ అభ్యాసములు అయినటువంటి శరీరమును గాయపరచుకొనుట, పచ్చబొట్లు వేయించుకొనుట, శూలలతో గ్రుచ్చుకొనుట, శరీర ఆకృతిని మార్చుకొనుట మొదలగునవి అన్యసంబంధమైనవై బైబిలు సిద్ధాంతములకు, పరిశుద్ధాత్మకు వ్యతిరేకమైనవి. ఈ విధమైన అభ్యాసములకు విశ్వాసుల జీవితాలలో చోటు లేదు (2 తిమోతి 2:8-10, రోమా 12:1-2, యెషయా 3:16-22, 1 యోహాను 2: 15-17).

## అంత్య కాల శాస్త్రము Eschatology

### వెయ్యేండ్ల పరిపాలనకు ముందు క్రీస్తు రెండవ రాకడ

### ( Pre-mellinneal second coming of Jesus Christ)

క్రీస్తు గొప్ప శక్తి , మహిమా ప్రభావములతో మేఘారూఢుడై తిరిగి వచ్చును (మత్తయి 24:27, 28). క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ తరువాత సజీవులమై నిలిచి యుండు మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడా ఉందుము ( 1 థెస్స 4:16-18 మరియు 1 కొరింథి 15:51, 52). మొదటి పునరుత్థానంలో లేపబడిన వారందరు గొఱ్ఱెపిల్ల వివాహ మహోత్సవంలో పాల్గొందురు (ప్రకటన 19:7-9). క్రీస్తు భూమి మీదికి తిరిగి వచ్చి ఆయన పరిశుద్ధులతో

వెయ్యేండ్లు పరిపాలన చేయును (4,6) మరియు జెకర్యా 14:4,5, 1 థెస్స 4:14, యూదా 14:15, ప్రకటన 5:10, 19:11-21)

**పునరుత్థానం (Resurrection)**

నీతిమంతులకు అవినీతిమంతులకు కూడా పునరుత్థానం ఉంటుంది. క్రీస్తు తన మహిమతో మేఘాలలో ప్రత్యక్షమగునప్పుడు నీతిమంతులు మొదట లేతురు. ఈ భూమి మీద క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలన అనంతరం అనీతిమంతుల పునరుత్థానం జరుగుతుంది. నీతిమంతులకును అనీతి మంతులకును పునరుత్థానము కలుగబోవుచున్నదని దేవుని యందు నిరీక్షణ యుంచియున్నాము (అపొ.కా 24:15 మరియు దానియేలు 12:2, ప్రకటన 20:4-6, యోహాను 5:28, 29, 1 కొరింథి 15:12-23, 41-58).

**నీతిమంతుల కొరకు నిత్యజీవము (Eternal Life for the Righteous)**

నీతిమంతులకిచ్చే బహుమానము దేవుని సన్నిధిలో నిత్యజీవము "వీరు నిత్య శిక్షకును, నీతిమంతులు నిత్యజీవమునకు పోవుదురు" (మత్తయి 25:46, లూకా 18:29,30, యోహాను 10:28, రోమా 6:22).

**అనీతిమంతులకు నిత్య శిక్ష (Eternal Punishment for Wicked)**

మారుమనస్సు మరియు రక్షణ పిలుపును తిరస్కరించిన వారు నిత్య శిక్షకు పాత్రులగుదురు (యోహాను 3:15-21). నరకములో స్వేచ్ఛ, తప్పించుకొనుట, నాశనము లాంటివి ఉండవు. నరకము రెండవ మరణము. కాని పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధికులును, అబద్ధికులందరును, అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు. ఇది రెండవ మరణము (ప్రకటన 21:8, మరియు 20:10-15, 2 థెస్స 1:7-10, యూదా 14:15, మత్తయి 25:46, మార్కు 3:29).

**క్రీస్తు విరోధి(అంత్యక్రీస్తు) (Anti Christ)**

అంత్యక్రీస్తు "క్రీస్తుకు వ్యతిరేకముగా" గాని, "క్రీస్తు స్థానంలో" గాని రెండింటిని కలుపుకొని గాని ప్రాముఖ్యత కలిగి యుంటాడు. క్రీస్తు తమ ప్రభువుగా, రక్షకుడుగా భావించి ప్రత్యేకముగా ఉన్నవారిని వ్యతిరేకించేవాడు క్రీస్తు విరోధి. అపొస్తలుడైన యోహాను అంత్యక్రీస్తు అనే పదము వాడియుండగా, అపొస్తలుడైన పౌలు కూడా అదే ఆత్మ మరియు అదే సిద్ధాంతమును గూర్చి మాటలాడుచూ "ధర్మ విరోధ సంబంధమైన మర్మము" మరియు "ధర్మ విరోధి" అని 2 వ థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక 2 వ అధ్యాయము 3 నుండి 8 వచనాలలో తెలియచేస్తున్నాడు. అబద్ధ ప్రవక్తలను, మోసగాండ్రను, అంత్యక్రీస్తులను యోహాను గుర్తించాడు (1 యోహాను 1:3, 2:18, 2 వ యోహాను 7). దానియేలు ప్రవక్త అదే ఆత్మతో దానియేలు గ్రంథము 7 వ అధ్యాయములో "మహాజంతును" గూర్చి ప్రవచించెను, ఇది ప్రకటన గ్రంథము 11, 13, 17, 19 అధ్యాయాలలో యోహాను చూచిన దర్శనములో ఉన్నటువంటి "మహాజంతువు"కు అనుగుణ్యాంగా ఉన్నది.

అంత్యక్రీస్తు మోసగించే మరియు తప్పుత్రోవ పట్టించే ఆత్మ కలిగి, ఈ ప్రపంచంలో క్రీస్తు సువార్తను, క్రీస్తును కలిగిన వారిని తికమకపరచి, సువార్తను చెడగొట్టుటకు దారులు వెదకుటలో ప్రాముఖ్యత కలిగియున్నదని మనం ఖచ్చితంగా చెప్పవచ్చు. యేసుక్రీస్తులో రక్షణ అనే సత్య సిద్ధాంతాన్ని చెడగొట్టి, అబద్ధ ప్రవక్తల సిద్ధాంతాలతో రాజీపడునట్లు చేయడమే అంత్యక్రీస్తు యొక్క లక్ష్యం, దాని కొరకు అనేక మత, సామాజిక, రాజకీయ పద్ధతులను ఉపయోగించుకుంటాడు (మత్తయి 24:4-5, 11, 23, 24).

చివరి దినాలలో ఒక ప్రత్యేకమైన వ్యక్తి వచ్చి అంత్యక్రీస్తు యొక్క వ్యక్తిత్వమును కనపరచుకొనును. ఈ మనిషి వివిధ రకాల లక్షణాలు కలిగినవాడుగా "ధర్మవిరోధి" (2 థెస్స 2:3, 2:8 ) మరియు "మహాజంతువు" ( దానియేలు 7:10, 11, 25, ప్రకటన 13:1) గా వివరించబడ్డాడు. ఈ మోసపూరితమైన ఆత్మ మరియు ఈ ధర్మ విరోధి యైన ఆత్మను గురించి యేసుప్రభువు తెలియచేశారు (మత్తయి 24:5,24, యోహాను 5:43). ఈ మహా జంతువు, ధర్మవిరోధిని గురించి మా సంఘంలో ఎక్కువ దిగులు లేదు గాని అంత్యక్రీస్తు ఆత్మ ఈ ప్రపంచంలో వ్యాపిస్తూ ఉన్నది, సంఘము ఎత్తబడేంతవరకు ప్రవచనంలో చెప్పబడ్డ ఈ ధర్మవిరోధి పూర్తిగా బయలుపరచబడడు అని తెలుస్తుంది (2 థెస్స 2:7-8). అప్పటి వరకు దేవుని ఆత్మ మరియు సంఘము వాడి యొక్క శక్తిని, వాడి పూర్తి ప్రత్యక్షతను అడ్డగించును.

దేవుని సంఘము బండమీద కట్టబడింది, ఈ బండ ఎవరనగా యేసుక్రీస్తే (మత్తయి 16:13-18) ఈయన కన్యక అయినటువంటి మరియ గర్భమందు మానవాకారము ధరించి జన్మించెను. మన పాపముల నిమిత్తమై చనిపోయి సమాధి

చేయబడి మూడవ దినమున పునరుత్థానుడై తిరిగి లేచెను. ఈయన ద్వారా మానవునికి దేవునితో సమాధానము తిరిగి పొందడానికి అవకాశము యేర్పడింది (రోమా 5:6-10). క్రీస్తు ఆత్మ కలిగిన విశ్వాసులు దేవుని ధర్మశాస్త్రమునకు అనుగుణ్యంగా జీవించుటకు అర్హత కలిగియుందురు (రోమా 8:1-7). అంత్యక్రీస్తు ఆత్మ పరిశుద్ధ లేఖనాలలో బయలుపరచబడినటువంటి దేవుని సత్యాన్ని, క్రీస్తు కృపారక్షణను వ్యతిరేకించును. అంత్యక్రీస్తు యొక్క అతి పాపిష్టికరమైన పలుకుబడి ప్రపంచమంతటా కనబడి, సత్య సువార్తను వ్యతిరేకిస్తూ, ప్రత్యామ్నాయంగా పురాణగాధలతో కూడిన అసత్య సువార్తను వెల్లడిస్తుంది (గలతీ 1:1-9, 2 కొరింథి 11:3-4). ప్రశస్తమైన ఆత్మలను మోసం చేసి, నాశనం చేయడానికి ఏర్పాటు చేయబడిన "మోసపూరితమై దురాత్మలు"(2 థెస్స 2:9, ప్రకటన 13:13-14). లేఖనాలలో బయలుపరచినటువంటి క్రీస్తు సత్యమునకు ఆయన బోధలకు వ్యతిరేకముగా ఉన్నటువంటి ఆత్మలను పరిశీలించి పరీక్షించి తెలుసుకొనుడి అని యోహాను విశ్వాసులను హెచ్చరిస్తున్నాడు (1 యోహాను 4:1-3). ఈ అంత్య క్రీస్తు యొక్క ఆత్మ ధర్మవిరోధిగా ఉండి క్రీస్తు రెండవ రాకడలో ఆయన ముఖకాంతిచేత, ఆయన వాక్శక్తి చేత పూర్తిగా నిర్మూలింపబడును (2 థెస్స 2:8). ఈ లోపుగా పరిశుద్ధులైనవారు దేవుని వాక్యం చేత, విశ్వాసము చేత, పరిశుద్ధాత్మ సహాయంతో పరిపూర్ణమైన శక్తిని పొంది అంత్యక్రీస్తు ఆత్మను వ్యతిరేకించి, దానిపై విజయం పొందుదురు.

## క్రైస్తవ జీవనం మరియు క్రమశిక్షణ కొరకు అభ్యాస సంబంధమైన సూత్రములు (Principles for Practical Christian Living and Discipline)

ఈ క్రింది మార్గదర్శక సూత్రాలు పరిశుద్ధ గ్రంథంలో స్పష్టముగా వివరించబడినవి లేదా పరిశుద్ధ గ్రంథమైన బైబిలులో అనుగుణంగా బోధింపబడినవి. అవి మన జాగ్రత్త, శ్రద్ధాశక్తులు, క్రీస్తులో మన బాంధవ్యాలు ఒకరికొకరు పెంపొందించుకొనులాగున మరియు క్రీస్తు నామమునకు ఘనత మహిమ కలుగచేయు మార్గములో జీవించులాగున మనలను ప్రోత్సహించునట్లును, సంఘము యొక్క గొప్ప సాక్ష్యమును బలపరచునట్లును మనము పరిశుద్ధ గ్రంధము ద్వారా బోధించబడ్డాము. అయినప్పటికి విశ్వాసులు ఉండవలసిన విధానం, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరిగా ఉండాలని లేఖనాల ద్వారా బోధించబడ్డాము (1 తిమోతి 4:12). "మనుష్యులు మీ సత్క్రియలు చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి అని యేసుక్రీస్తు ఆదేశించారు (మత్తయి 5:16).

### ప్రార్ధన (Prayer)

"మెలకువగా ఉండి ప్రార్ధన చేయుడి" అని యేసుక్రీస్తు వారు మనకు బోధించారు (మత్తయి 26:41). మనము "అపాయకరమైన దినాలలో" జీవిస్తున్నాము మరియు ప్రభువు రాకడ సమీపిస్తుండగా చాలా క్లిష్టమైన పరిస్థితులు సంభవిస్తాయని యేసుక్రీస్తు మరియు అపొస్తలులు హెచ్చరించారు. అందుచేత అనుదిన కుటుంబప్రార్ధన, దైవధ్యానం ప్రతి కుటుంబంలోను, సంఘంలోను ప్రాముఖ్యత కలిగియుండవలెను. స్థానిక సంఘాలలో వ్యక్తిగతంగా ప్రార్ధనను నిర్వహించే వైఖరి ఆత్మీయతకు ఒక కీలకమైన అంశం. విసుగక నిత్యము ప్రార్ధన చేయుచుండవలెనని యేసుక్రీస్తు వారు చెప్పారు (లూకా 18:1) మరియు యెడతెగక ప్రార్ధన చేయండి అని అపొస్తలులు విశ్వాసులను ప్రోత్సహించారు (1 థెస్స 5:17). "ఒకరికొరకు ఒకరు" ప్రార్ధన చేయుట యందు కూడా ఆనందించాలి (యాకోబు 5:16 ). అధికారుల కొరకును, దేవుని కొరకు సమర్పించుకున్న వారి కొరకును ప్రత్యేక ప్రార్ధనలు చేయవలసిన వారమై యున్నాము (1 తిమోతి 2:1-3). ప్రార్ధన సంఘజీవనమునకు అత్యంత ప్రాముఖ్యమైనది, అట్టి సంఘము ప్రార్ధనామందిరముగా పిలువబడుతుంది (యెషయా 56:7, మత్తయి 21:13).

### పరిశుద్ధ గ్రంధ పఠనం (Bible Study)

దేవుని బిడ్డల ఆత్మీయ అభివృద్ధికి బైబిలు చదువుట మరియు ధ్యానం చేయుట అనేవి చాలా ప్రశస్తమైనవి. ప్రతి సంఘ సభ్యుడూ కూడా దేవుని పరిశుద్ధ వాక్యానికి విశ్వాసపాత్రుడైన విద్యార్ధిగా ఉండుటకు ప్రోత్సహించబడ్డాడు. "నిన్ను నీవే దేవునికి కనబరచుకొనులాగున వాక్యాన్ని ధ్యానించుము" అని పౌలు చెప్పుచున్నాడు (2 తిమోతి 2:15), ఎందుకనగా క్రీస్తు యేసునందు ఉంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్ధమైన జ్ఞానము నీకు కలిగించుటకు పరిశుద్ధ లేఖనములు శక్తిగలవి (3:15) ఇంకా ముందుకు వెళ్ళినట్లయితే దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనమును ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" అని పౌలు చెప్పుచున్నాడు (16 వ వచనము). దేవుని వాక్యము యొక్క ప్రాముఖ్యతను వక్తయైన కీర్తనాకారునిచే తెలియచేయబడింది "నీ వాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది", "నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యమును ఉంచుకొని యున్నాను"(కీర్తన 119:105, 11).

**సంఘమునకు హాజరగుట మరియు ఆరాధన (Church Attendance and Worship)**

ప్రశస్తమైన విశ్వాసమును ఇష్టపడే విశ్వాసులతో సహవాసము మరియు ఆరాధన క్రైస్తవ జీవితంలో ప్రధాన భాగమై యున్నది. ఆరాధన ఆత్మలో హృదయస్పందన కలిగి దేవుని వాక్యముతో ఐఖ్యమై ఉండాలి (యోహాను 4:23, ఎఫెసీ 5:19). సంఘము యొక్క ప్రతి సభ్యుడు కూడా క్రీస్తు శరీరంలో ఒక భాగమై యున్నాడు కావున సంఘంలో చురుగ్గా పాల్గొనే విషయంలో ఒక సభ్యుడు విఫలమైనప్పుడు సంఘము అడ్డుకునే పరిమాణము గలదై యుండాలి. ఆ ప్రకారంగా సభ్యులు సంఘం నిర్వర్తించే ప్రతి అంశంలోను చురుగ్గా పాల్గొని సాధ్యమైనంత మద్దతు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. మనము ఇప్పుడు జాగ్రత్తగా మనసు పెట్టిన ఈ అంశానికి హెబ్రీ రచయిత యొక్క ప్రోత్సాహము చక్కగా సరిపోతుంది "కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:25). చిన్నబిడ్డలు దేవుని మందిరమును గౌరవించి మాదిరిగా యుండుటకు ఇంటి వద్దనే నీతి బోధనలు నేర్పించాలి. సంఘ సేవకులు వారి కుటుంబములోను, వారి జీవన విధానములోను, వారి సంభాషణలోను మాదిరికరమైన జీవితాన్ని కలిగియుండాలి మరియు పవిత్రమైనదానికి అపవిత్రమైనదానికి మధ్య వ్యత్యాసమును ప్రజలకు బోధించువారై యుండాలి(యెహెజ్కేలు 44:23).

ఒక ప్రార్థనాపూర్వకమైన వైఖరి ఆరాధన వైపును, దేవుని యొక్క వాక్య పరిచర్య జరిగించుటకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. కావున విశ్వాసులు ప్రార్థనాపరులై యుండి, అభిషక్తులు, సంఘాధినేతలు ఇచ్చే వర్తమానముల వైపు ఆశక్తులైయుండాలి లేని యెడల సాతానుడు వచ్చి వారి హృదయములలో నాటబడిన వాక్యమును ఎత్తుకుపోతాడు లేదా అపహరిస్తాడు (మార్కు4:4, 15).

మా ఆరాధనా స్థలాలు మంచి వాతావరణముతో నింపబడుటకు పరిశుద్ధాత్మ వలన దేవుని ప్రేమ మా హృదయములలో ధారాళముగా పోయబడినది. ప్రేమ ప్రతి చర్యను పాలించుటయే గాక ఏ బేధము లేకండా ప్రతి ఒక్కరికి చూపించబడుతుంది ( 1 కొరింథి 13). సందర్శకులకు చూపించే ప్రేమ విషయంలో మనం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొన వలసియున్నది. "మీరు ఒకని యెడలన ఒకరు ప్రేమగలవారైన యెడల దీనిని బట్టి మీరు నా శిష్యులని అందరును తెలుసుకొందురు" అని యేసుక్రీస్తు వారు చెప్పారు (యోహాను 13:35).

**వివేకముగా నడచుకొనుట (Walking Circumspectly)**

దినములు చెడ్డవి గనుక సమయమును సద్వినియోగము చేసుకొనుచు దేవుని బిడ్డలైన వారు అజ్ఞానుల వలెగాక జ్ఞానుల వలె నడుచుకోవాలి (ఎఫెసీ 5:15, 16). ఇంటివద్ద మరియు బయట పవిత్రమైన జీవితం జీవించాలేగాని ఇతరులు నిన్ను చూచి వేషధారివని నిన్ను గూర్చి మాటలాడుటకు గాని, ఆలోచించుటకు గాని నీవు అవకాశమివ్వరాదు. దేవుని బిడ్డగా మారిన మన జీవిత విధానం, సంభాషణ, మాటలోను, క్రియలలోను పరిశుద్ధత ఉండాలి. ఈ లోకంలో క్రీస్తు ప్రతినిధులుగా, దేవుని సంఘసభ్యులుగా నమ్రత మరియు శాంతగుణముతో మనలను మనము రూపుదిద్దుకోవాలి (కీర్తనలు 1:1-3, ఫిలిప్పి 1:27, 1 థెస్స 5:15-23).

**వినోదము మరియు ప్రాపంచిక ఆకర్షణలు (Entertainment and Worldly Attractions)**

క్రైస్తవులు వినోదము మరియు ప్రాపంచిక ఆకర్షణలలో ఎన్నటికి పాలుపొందకూడదు అలాంటి చోట పరిశుద్ధతకు సంబంధించిన సూత్రాలు రాజీపడే అవకాశముంది. విశ్వాసులు అవిశ్వాసుల కార్యక్రమాలలో పాల్గొనేటప్పుడు వివేకముగా వ్యవహరించాలి లేనియెడల సాతాను పన్నిన వలలో చిక్కుకుంటారు. "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని వెదుకుచూ తిరుగుచున్నాడు"(1 పేతురు 5:8, 2 పేతురు 2:19-22).

**అక్రమ సంబంధాలు (Illicit Relationships)**

అపవాదికి చోటియ్యకుడి అని పౌలు బోధిస్తున్నాడు (ఎఫెసీ 4:27). సహోదరీ సహోదరులు మరీ దగ్గర సహవాసము కలిగి అన్యోన్యత కలిగియుండుట వల్ల వారు ప్రభువునందు సహోదరీ సహోదరులైనప్పటికి శోధన కలిగించే పరిస్థితులు ఏర్పడి "సాతాను తంత్రములకు" అవకాశమిచ్చే పరిస్థితులు యేర్పడతాయి. సంసోను అవివేకము ఒక మంచి ఉదాహరణగా చెప్పవచ్చు అది అతనిని దేవుని కృపనుండి తొలగిపోయేటట్లు చేసింది (న్యాయాదిపతులు 16). ఇదే స్థితినుండి యోసేపు తెలివిగా తప్పించుకున్నాడు (ఆదికాండము 39). పౌలు భక్తుడు బహుశా యోసేపును దృష్టిలో పెట్టుకుని జారత్వమునకు

దూరముగా పారిపోవుడి అని వ్రాసియున్నాడు (1 కొరింథి 6:18). ప్రభువు సోదరుడైన యాకోబు మాటలు జ్ఞప్తికి తెచ్చుకుందాం "దురాశ గర్భము ధరించి పాపమును కనగా పాపము పరిపక్వమై మరణమును కనును''(యాకోబు 1:13-15). ఈ పవిత్రమైన బోధనలు దృష్టిలో పెట్టుకుని అధిక జాగ్రత్త వహించాలి, అలాంటి సంఘటనలు ఒకని ప్రవర్తనపై ప్రతిబంబించి క్రీస్తుకు, క్రీస్తు సంఘానికి అపఖ్యాతిని తీసుకువస్తాయి కాబట్టి వాటిని విడిచిపెట్టాలి.

**వెలుపటి అలంకారము (Outward Adornment)**

ప్రస్తుత ప్రపంచానికి క్రైస్తవులు క్రీస్తుకొరకు రాయబారులుగా (ప్రతినిధులుగా) ఉన్నారు (2 కొరింథి 5:20). అలాంటివారు ప్రభువుయొక్క పరిశుద్ధతకు, నిష్కపటత్వమునకు తగినట్లుగా తమ్మును తాము అలంకరించుకోవాలి. ఒక వ్యక్తి ఈలోకసంబంధమైన ఫేషియల్ పెయింట్స్, బంగారము, ముత్యాలు, వెలగల వస్త్రాలు మొదలగు వాటితో అలంకరించుకొనుట వల్ల దేవుని కొరకు ప్రత్యేకించబడిన అతని జీవిత సాక్ష్యమునకు ఇది విరుద్ధమైనదిగా ఉండును. "జడలు అల్లుకొనుటయు, బంగారునగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించుకొనుటయునను అలంకారము మీకు అలంకారముగా నుండక, సాధువైనట్టియు, మృధువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను; అది దేవుని దృష్టికి మిగుల విలువగలది'' ( 1 పేతురు 3:1-6, 1 తిమోతి 2:8-10, యెషయా 3:16-24, 61:10).

**సంఘము మరియు వ్యక్తిగత క్రమశిక్షణ(Corporate and Self-Discipline)**

ఒకనియొక్క ఆత్మీయ జీవితము మరియు తన విశ్వాసమును గురించి స్వయంగా పరిశీలన చేసుకోవాలి (1 కొరింథీ 11:28). ఇతరుల పట్ల నిజాయితీ కలిగియుండుట అనేది మంచిదియు మరియు ప్రోత్సహించబడినదియునై యున్నది. మనం మన సహోదరులకు కావలివాళ్లం. వారికి దేవుని ఆత్మతోను, దేవుని జ్ఞానముతోను, ప్రేమతోను సువార్త సంబంధమైన క్రమశిక్షణతోను సలహా ఇవ్వవలసిన వారమై యున్నాము (మత్తయి 18:15-20) (విమర్శించే కఠిన ఆత్మ విమర్శింపబడేవారికి, విమర్శించేవారికి కూడా హానికరము మత్తయి 7:1-5, 2 కొరింథీ 2:1-11, గలతీ 5:14, 15, ఎఫెసీ 4:30-32). తప్పుచేసిన సహోదరీ సహోదరుల యెడల మంచిమనస్సుతో ఎల్లప్పుడు ప్రార్ధనాపూర్వక సలహా ఇస్తూ చివరకు క్రమశిక్షణను అమలుచేయాలి (1 కొరింథీ 5:1-7, గలతీ 6:1-5).

....................................